www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం, 22 నవంబర్ 2023 పేజీలు : 10


## సీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే
# బీఆర్ఎస్ గెలుపునకు అండ

- ఎన్నికల సమయంలో వచ్చి పోయే వాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదు....
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి....
- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం
- ప్రతి ఇంటికో పథకమే నన్ను గెలిపిస్తుంది బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి : వనమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్షరం న్యూస్:** ఎన్నికల సమయంలో వచ్చి పోయే వాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని , ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడినే ఎన్నుకోవాలని,సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతి ఇంటికో పథకమే తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బివనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, మున్యా తండా, దుడియా తండా, పెద్దతండ,రేగళ్ల ప్రాంతాల్లో నిహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో ప్రతి కుటుంబానికి ఒక పథకం అందే విధంగా రూపకల్పన మిగతా2 లో..






## సక్రమంగా పోలింగ్ నిర్వహణకు
# కట్టుదిట్టమైన చర్యలు

- అత్యవసర సర్వీసుల వారి కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు
- పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసి అవసరమైన శిక్షణ అందించాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

పెద్దపల్లి, ప్రతినిధి /అక్షరం న్యూస్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, మిగతా2 లో..




2లో..

## కింగ్ మేకర్ అవ్వాలని
# బి.జె.పి ప్రయత్నాలు

- హాంగ్ కోరుకుంటున్న బి.జె.పి.
- బలం ఉన్న చోటే ఫోకస్.

*రాష్ట్రం లో ఎన్నికల సమీపిస్తుండగా పోటీ చేస్తున్నప్రధాన పార్టీలు గెలిచే స్థానాలను లెక్కలు వేసుకుంటు, గెలిచే సీట్ల అంకెల తో సహ ప్రకటించేస్తున్నారు.* దానికి తోడు నాయకుల చేరికల పర్వం కూడ పెంచుకుంటూ తమధే గెలుపు గా ప్రచారాలు నిర్వహిస్తున్నారు, అయితే బి.జె.పి తీరు ఇందుకు భిన్నంగా ఉంది. గెలుపు తమదే అంటూ పైకి ప్రకటనలు చేస్తున్నా,అంతర్గతంగా కొన్ని స్థానాలను మాత్రమే టార్గెట్ చేస్తూ, ఆ స్థానాలను కైవసం చేసుకోవడం కోసం తమ ప్రయత్నాలు ముమ్మరంగా చేసుకుంటుంది. గతంలో బలంగా ఉన్న,స్థానాలను, రెండో స్థానంలో నిలిచిన స్థానాల పైనే ఫోకస్ పెట్టింది. బలమైన అభ్యర్థులు ఉన్నారనుకున్న చోట్ల గట్టి ప్రయత్నాలు చేస్తోంది. బలం తక్కువగా ఉన్న చోట,క్యాడర్ ను , ఉనికిని కాపాడుకోవడం కోసమే పోటీ లో ఉంది. అందుకే తమకు పట్టు, బలం ఉన్న చోట నెగ్గాలని భావిస్తోంది.

- సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్

## పచ్చగున్న తెలంగాణలో
# చిచ్చుపెట్టెలా ఆంధ్రపార్టీల కుట్రలు



- సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడేసిన కాంగ్రెస్ పార్టీ.కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభకోణం
- గని కార్మికులను కంటికి రెప్పల కాపాడుతున్న సిఎం కేసీఆర్
- కార్మిక అన్నల్లారా ఆలోచించి ఓటెయ్యండి
- బంగారు తెలంగాణ నిర్మాణానికి కేసీఆర్ అహర్నిశలు కృషి
- బిజెపి హయంలో సింగరేణి ప్రైవేటీకరణ చర్యలు
- భావితరాల బాగు కోసం బిఆర్ఎస్‌ను గెలిపించండి
- రామగుండం శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

2లో..

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** పచ్చగున్న తెలంగాణలో చిచ్చుపెట్టెలా ఆంధ్రపార్టీల కుట్రలు,సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడేసిన కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభకోణంలు జరిగాయని,గని కార్మికులను కంటికి రెప్పల కాపాడుతుంది సిఎం కేసీఆర్ రనీ తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎలాగా ఉండేవో ఒక్కసారి ఆలోచించాలని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం తో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రతి కార్మిక కుటుంబంలో సంతోషం వెలుగులు నిండయాని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే సీఎం కేసీఆర్ కి మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.

# సీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు అండ

(మొదటి పేజీ తరువాయి)

చేసి అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఇంటికో పథకం ద్వారా ప్రజల్లో కేసీఆర్ పై అపార నమ్మకం కలిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై మాటలు చెప్పే నాయకుల నమ్మొద్దు అని, ఎన్నికల్లో తప్పనిసరిగా వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని , నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితరపించే తనలాంటి వాళ్ళని ఆదరించాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చి పోయే వాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని , ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని నాలుగు దశాబ్దాలుగా ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే అద్భుతంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు ఎవరికైనా అందని సంక్షేమ పథకాల విషయంలో తన వంతు కృషి చేసి అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 4,000 మందికి పైగా పోడు పట్టాలను అందించిన ఘనత తనదేనని, పోడుపట్టాలు పొందిన రైతులు ప్రస్తుతం రైతుబంధు పథకాన్ని సైతం పొందుతున్నారని ఇది కేసీఆర్ కృషి ఫలితమేనని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందరికీ పోడు పట్టాలను అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. ప్రజలు ఎలాంటి ఆలోచన చేయకుండా మరొకసారి బీఆర్ఎస్ ను గెలిపించి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోష్యం చెప్పారు. గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేస్తూ తన విజయం కోసం కృషి చేస్తున్నారని ,ఇందుకోసం అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ప్రచారంలో ఎడవల్లి కృష్ణ, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపీపీ భూక్య సోనా, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు ? ప్రచారంలో అడుగడునా వనమాకు నీరాజనం పలికిన ప్రజలుఅసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, మున్యా తండా, దుడియా తండా, పెద్దతండ, రేగళ్ల గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి నీరాజనం పలికారు. యువకులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ సాధారంగా గ్రామాల్లోకి స్వాగతం పలికారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున మరోసారి బరిలో నిలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును అనుకరిస్తూ ప్రజలు, మహిళలు నువ్వే రావాలి.. వనమా కావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అభివృద్ధి ప్రదాత వనమా వెంకటేశ్వరరావు లాంటి వ్యక్తికి మరోసారి అండగా నిలుస్తామని ఆయనకు భరోసా కల్పించారు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పిలిస్తే పలికే నాయకుడుగా ఉన్నా వనమాయే తమ నాయకుడని కొనియాడారు. ప్రజల మనిషిగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న వనమాకే తమ మద్దతు అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# పచ్చగున్న తెలంగాణలో చిచ్చుపేట్టెలా ఆంధ్రపార్టీల కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఆర్జీవన్ ఏరియా వర్క్ షాపు సమీపంలో ఎమ్మెల్యే చందర్ ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన జరుగుతున్న ఎప్పుడు సాధారణ ఎన్నికలు కావని అన్నారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి,కాంగ్రెస్ బిజెపి ఆధ్వర్యంలో అధికార దాహానికి జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. 14 ఏళ్ల వీరోచిత పోరాటంతో తెలంగాణను సాధించిన సీఎం కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని ఓర్వలేని తెలంగాణ ద్రోహి అయిన టిడిపి,కాంగ్రెస్కు మద్దతుగా నిలవడం, సింగరేణిని ప్రైవేటీకరణ చెయ్యాలని బిజెపికి జనసేన పొత్తు కలపడం మోసపూరిత విధానాలు మనకు అర్థమవు తున్నాయని అన్నారు.సీఎం కేసీఆర్ అమర వీరుల స్ఫూర్తితో నీళ్లు,నిధులు,నియామకాలు రాష్ట్రం లో సమర్థవంతంగా పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు.55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో చీకటి అనుమకుందని,కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల కాలంలో మీ ఇంటిలో ఆనంద వెలుగులు నిండుతున్నాయని అన్నారు.సమగ్ర అభివృద్ధిని సాధిస్తున్న తెలంగాణను దెబ్బతీయాలని కుట్రతో కాంగ్రెస్,బిజెపిలు మోసపూరిత విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు.ప్రపంచంలోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక గుర్తింపు ఉందని ఆయన అన్నారు.ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లు అందడంతో తెలంగాణ ప్రాంతమంతా పచ్చని పంట పొలాలతో సస్య శ్యామలంగా రూపుదా ల్చిందని అన్నారు.రైతన్నల సంక్షేమం కోసం 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంటు, రైతుబంధు రైతు బీమా అందించడం జరుగు తుందని అన్నారు.కెసిఆర్ సహకారంతో రామగుండం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే చందర్ తెలిపారు.గత ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపించిన రామగుండం ప్రజానీక ఆరోగ్యం కోసం రూ.500 కోట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేదలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా సింగరేణి కార్మిక పిల్లలకు స్థానిక మెడికల్ కళాశాలలో 5 శాతం కోటాను కేటాయించడం జరిగిందని తెలిపారు.స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమ శాఖ మంత్రి కేటీఆర్ రూ.30 కోట్లతో ఐటీ పార్కు,102 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కులకు ఫౌండేషన్ వేశారని అన్నారు. అంతేకాకుండా రామగుండంలోని మౌలిక వసతులతో ఉపయోగించి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని, రామగుండం ఇండస్ట్రియల్ కారి డారిగా తీర్చిదిద్దుతా నని ఆయన అన్నారు.మోసపూరిత విధానాలతో వస్తున్న కాంగ్రెస్,బిజెపి మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే కోరారు.బంగారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సాధ్యమవు తుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల బిడ్డగా సమస్యలు ఇబ్బందులు నాకు తెలుసు నని,వాటి సమస్య పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని ఆయన అన్నారు. రామగుండంలోని కొంతమంది హీనులుసింగరేణి కార్మిక వాడలకు మిషన్ భగీరథ మాదిరిగా స్వచ్ఛమైన నీరును అందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. అభివృద్ధిపై చర్చ పెట్టకుండా వ్యక్తిగత మాటలు మాట్లాడుతున్నారని,రాబోయే కాలంలో ప్రజలే వారికి తగిన గుణపాఠం నేర్పుతారని ఆయన అన్నారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సహకారంతో ఆదాయ పన్ను రద్దు అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.సింగరేణి కార్మికులు ఉద్యమంలో వెన్నుదన్నుగా నిలిచారని,రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా ఉండి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మనమే పాలించు కుందామని ఆయన అన్నారు.నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని,కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అదేవిధంగా ఈనెల 24 వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో నియోజకవం గ్రప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య,కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, టీబీజీకేఎస్,బిఆర్ఎస్ నాయకులు పిటి స్వామి,నూనె కొమురయ్య,గంద్ర దామోదర్,కనకం శ్యామ్సన్,జావిద్ పాషా,వడ్డేపల్లి శంకర్,చెలుకలపల్లి శ్రీనివాస్,మండల రమేష్,పుట్ట రమేష్,శంకర్, మల్లారెడ్డి,దాసరి నర్సయ్య, మల్లయ్య,నాయిని శంకర్,సుంకరి నారాయణ,కౌటం బాబు,ముదిగిరి మల్లేష్,జనగామ మల్లేష్,కర్రావుల మహేష్,కొంద్రా అంజయ్య,నేరెల్లి సదయ్య,దేవ వెంకటేశం,అడప శ్రీనివాస్,జిమ్మీ బాబు,బండరాజు, దేవి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఈ సారి విజయం నాదే

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 21/ అక్షరం న్యూస్:** :రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఈ సారి విజయం నాదే అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని హ్యాపీహోమ్స్‌లో మంగళవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. ముస్లీం,మైనార్టీ ఆడపడుచుకలను కలిసి వారికి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే అందరి బతుకులు మారుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అధికారం సాధించిన వెంటనే అమలు చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌లు ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం మానేశాయన్నారు. 15 సంవత్సరాలుగా రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యేగా ఉన్న ప్రకాష్‌గౌడ్ చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిపోయిందన్నారు. పేద, బడుగు వర్గాలతో పాటు నిరుద్యోగల ఉసురుతో బీఆర్ఎస్ ప్రభుత్వం తపనం ఖాయమని ఆయన అన్నారు.

## కింగ్ మేకర్ అవ్వాలని బి.జె.పి ప్రయత్నాలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారి బి.జె.పి, పార్టీ నాయకులు ఎం.పి. అరవింద్, ఈటెల రాజేందర్, బండి సంజయ్, లాంటి నేతలు ముప్పై సీట్లు గెలిచినా ప్రభుత్వాన్ని తామే ఏర్పాటు చేస్తామనే వీరి ప్రకటనలు దేనికి సంకేతం.? గెలువాల్సిన మాజిక్ ఫిగర్ ను వదిలేసి కేవలం ఇరవై నుంచి ముప్పై సీట్లు గెలిచినా అధికారం స్వంతం చేసుకోవచ్చనే వాదన లో నిజం ఎంతుంది. ? ఇది సాధ్యమేనా.! అనే ప్రశ్నలకు జవాబు సూక్ష్మంగా విశ్లేషిస్తే అవును అధికారం ఈ పార్టీ స్వంతం చేసుకోవచ్చనే సమాధానం వస్తుంది. కర్నాటక లో కుమార స్వామి,తెలంగాణ లో మజ్లిస్, మహారాష్ట్ర లో ఎన్.సి.పి. ఉత్తర ప్రదేశ్ లో ఆర్.ఎల్.డి.తో పాటు మరెన్నో పార్టీ లు,దేశ వ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాల్లో తమకు సంఖ్యా బలం తక్కువగా ఉన్నా అధికారం లో పెత్తనం చెలాయిస్తున్నాయి. బౌగోళిక పరిస్తితుల దృష్ట్యా తెలంగాణ లో పుంజుకోవడం అంత ఈజీ కాదని,బలపడేందుకు చాలా సమయం పడుతుందని బి.జె.పి భావిస్తోంది .అది కూడ ఎన్నికల సమయం వరకు నిలబడుతుందా లేదా అనేది కూడ చెప్పడం కష్టమే, అందుకే తెలంగాణ లో పాగా వేసేందుకు బి.జె.పి. కొత్త ప్రణాళిక తో ముందుకు వెళుతుంది. హాంగ్ వచ్చేలా బి.జె.పి పావులు కధుపుతుంది. తద్వారా తాము కింగ్ మేకర్ గా పాలన లో సాగించాలనే ప్లాన్. దీంతో పాటు, ఇంత వరకు కింగ్ మేకర్ గా ఉన్నామజ్లిస్ ను మత కార్డు తో చెక్ పెట్టె యోచన. ముస్లిమ్ వర్సెస్ హిందూ, ఎవరు కావాలి అనే నినాదం తో పార్టీ లను ఇరుకున పెట్టె ప్లాన్ తో పకడ్బందీ గా పావులు కదుపుతుందని అర్థం అవుతుంది. అందులో భాగంగా అన్నీ పార్టీలకు భిన్నంగా అందరికంటే ముందు బి.సి.సామాజిక వర్గానికి చెందిన నాయకుడినే ముఖ్యమంత్రి చేస్తామనే ప్రకటన తో బి.సి. నాయకులను ఆకట్టుకునే ఓ పాచిక విసరడం కూడ ప్రణాళిక లో భాగమని రాజకీయ పండితుల విశ్లేషణ. ఒక వేళ హాంగ్ వస్తే తెలంగాణ రాజకీయాల్లో బి.జె.పి కీలక పాత్ర పోషించడం ఖాయం. అందుకే తెలంగాణలో ఎలాగైనా హంగ్ తీసుకు రావాలననే బి.జె.పి.ప్రయత్నాలు ఏ మేరకు సఫలం అవుతాయో, పార్టీల సమీకరణాలు ఎలా మారుతాయో ఎన్నికల రిజల్ట్స్ వరకు వేచి చూడాల్సిందే.



(మహమ్మద్ యూసుఫ్ అలీ)

## సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందు కు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 98 వేల 348 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 72 వేల 753 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరుకున్నాయని, వాటిలో 293 మినహాయించి మిగిలిన కార్డులు పంపిణీ చేశామని అన్నారు. ఓటరు గుర్తింపు కార్డు ప్రింటింగ్ వారితో సమన్వయం చేసుకున్నామని, నేడు మరో 14 వేల 962 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరుకుంటున్నాయని, మరో 2 రోజుల్లో 7 వేల 719 ఓటరు గుర్తింపు కార్డులు వస్తాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన నెల రోజుల్లోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తాం

- మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) నవంబరు 21, అక్షరం న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణ రావు సుల్తానాబాద్ పట్టణం లోని కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిశారు, ఉదయమే కాలేజీ గ్రౌండ్ కు చేరుకున్న విజయ రమణారావు వాకేర్స్ తో కలిసి కొంత సేపు నడక సాగించారు, వాకర్స్ సమస్యలు తెలుసుకున్నారు.వర్షాకాలం లో గ్రౌండ్ వర్షాల తో నడవడానికి వీలు లేకుండా బురద మయం అవుతుందని, వాకింగ్ ట్రాక్ ఆవశ్యకత గురించి వాకర్స్ మాజీ ఎమ్మెల్యే కు వివరించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యే క్రీడలకు పుట్టినిల్లు సుల్తానాబాద్ యువత కోసం ఎలాంటి క్రీడా వసతులు, కనీసం వాకింగ్ ట్రాక్ కూడ ఏర్పాటు చేయక పోవడం విచారకరమని విమర్శించారు. సుల్తానాబాద్ పట్టణానికి సంభందిచ్చిన కార్యాలయాలను పెద్దపల్లి కు తరలించారని ఆరోపించారు..తాను గెలిచిన నెల రోజుల్లోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని వాకర్స్ కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, క్రీడా కారులు ముస్తఫా, ఎనగందుల ఎల్లారెడ్డి. కాంగ్రెస్ నాయకులు వర ప్రసాద్, సిద్ద తిరుపతి, అబ్బయ గౌడ్,అమీర్ శెట్టి తిరుపతి,కుమార్ కిషోర్, సిరిగిరి శ్రీనివాస్,బిరుదు కృష్ణ,చిలుక సతీశ్, తో పాటు వాకర్స్ పాల్గొన్నారు.

## ప్రచారం నిర్వహించిన బి.జే.పీ.పార్టీ నాయకులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) నవంబరు 21, అక్షరం న్యూస్ :** సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బి.జె.పి. అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ గెలుపు కొరకు మంగళవారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 15వ వార్డ్ లో బి.జే. పి.పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగింది. ప్రచారం లో భాగంగా బి.జె.పి. మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ బిజెపి అభ్యర్థి ప్రదీప్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అద్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, ఎల్లంకి రాజన్న, వనజ, మేండ శంకరయ్య, అమ్ముల కుమార్, గజభింకర్ పవన్ మాటురి లత, పల్లె తిరుపతి, శేకర్ మాస్టర్, ఎనగందుల సతీష్, బుర్ర సతీష్ గౌడ్, భూసారపు సంపత్, వల్సా సాయికిరణ్, పోచంపల్లి ఈశ్వర్, కైరోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో కొన సాగుతున్న చేరికలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 21, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలో కౌన్సిలర్లు వరప్రదీప్,చింతల సునీత రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా యువకులు, మహిళలలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చింతల ధర్మయ్య, యాదగిరి, తిరుపతి ,కుమార్, నరేష్,రమేష్,కనకయ్య ,రంగయ్య, రాములు, సత్తయ్య ,నారాయణ తో పాటు కాంగ్రెస్ నాయకులు, అబ్బయ్య గౌడ్, కిషోర్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాములు స్మారక గ్రంథాలయ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు..

**- అక్రమ పట్టాకు సహకరించిన రామగుండం కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, ఎమ్మార్వో సబ్ రిజిస్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: కే. విశ్వనాథ్ ఐఎఫ్టియు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇఫ్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శిఈదునూరి రామకృష్ణ**




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 21/ అక్షరం న్యూస్:** గోదావరిఖనిలో 1994లో ఓసిపి త్రీ కింద భూములు కోల్పోయిన నివాసితులకు అదేవిధంగా ఐఎఫ్టియు కార్యాలయం కొరకు 2000 సంవత్సరంలో గోదావరిఖని ప్రశాంత్ నగర్ లో సింగరేణి యాజమాన్యం స్థలాలను కేటాయించిందని వారు అన్నారు.రాజీవ్ రహదారి పక్కన ఉన్న స్థలాన్ని గత 23 సంవత్సరాలుగా పార్టీ ఆధీనంలోనే ఉన్నదని.ఆ స్థలాన్ని కార్మికుల కోసం చివరిదాకా పోరాడి అమరుడైన కామ్రేడ్ యు రాములు స్మారక గ్రంథాలయానికి కేటాయించబడిందని.. కోట్లు విలువ చేసే ఈ స్థలంపై కొంతమంది భూ కబ్జాలకు పాల్పడే వాళ్ళు కన్నేసి ఈ స్థలంలో ఇల్లు ఉన్నట్టుగా చిత్రి కరించి తప్పుడు పత్రాలు సృష్టించి ఇట్టి స్థలాన్ని జీవో నెంబర్ 76 ఆధారం చేసుకుని అక్రమంగా పట్టా చేసుకోవడం జరిగిందని ఇదే స్థలంలో రోడ్డు వెడల్పు కింద తన చిన్న చిన్న దుకాణాలు కోల్పోయిన చిరు వ్యాపారస్తులు ఈ స్థలంలో గత అనేక సంవత్సరాలుగా ఉండి తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. వారిని సైతం బెదిరింపులకు గురి చేస్తూ అక్రమంగా పట్టా పొందిన వారు దౌర్జన్యానికి దిగుతున్నటువంటి పరిస్థితి ఉన్నదని. ఇది సరైనా పద్ధతి కాదని వారు హెచ్చరించారు. చిరు వ్యాపారుల పైన వేధింపులు మానుకో వాలని, దొంగ పట్టా చేసిన వారిపై. పట్టా చేసుకున్న వారి పై కలెక్టర్ గారికి పిర్యాదు చేస్తామని. వీరికి ప్రశాంత్ నగర్ వాసుల సమక్షంలో తగిన బుద్ధి చెప్పక తప్పదని వారు హెచ్చరిక జారీ చేశారు.

# ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కు పై అవగాహన సదస్సు





**-అసంఘటిత రంగ కార్మికులతో ఓటు అవగాహన సదస్సు,ప్రజా చైతన్య యాత్ర....**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 21/అక్షరం న్యూస్:** 23-రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.ఓ అరుణశ్రీ ఐఏఎస్. ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు.రామగుండంమున్సిపల్ అసంఘటిత రంగ కార్మికులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓటు హక్కు,ఓటు ప్రాముఖ్యత,ఓటు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందనీ,ప్రతి ఒక్క కార్మికుడు వారి ఓటుహక్కును ర్మికులనుచైతన్య పరిచారు.కళాజాతర బృందం కళాకారులచే ఆట, పాట ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్,రామగుండం లేబర్ ఆఫీసర్ శ్రీధర్,స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్,స్వీప్ రామగుండం నోడల్ అధికారి స్వరూప రాణి కార్మికులు పాల్గొన్నారు.అదేవిధంగా నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచె గోదావరిఖని లోని లెనిన్ నగర్, సీతానగర్ ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ,ఆట,పాటలతో ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది ,ఐ.సి.డి.ఎస్.సిబ్బంది,ఆర్.పి.లు,ఆశవర్కర్లు,అంగన్వాడీ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనం ఖాయం





**- రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 21/ అక్షరం న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనం ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో తోకల శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పద్మశాలిపురం, అత్తాపూర్, రాంబాగ్ ప్రాంతాలకు చెందిన 150 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు యువకులు చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శంషాబాద్ మండలం సిద్ధాంతి గ్రామ సరిహద్దులో ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో మంగళవారం తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. సిద్ధాంతి, యాదవ బస్తీలో ముమ్మరంగా నాయకులతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే సిద్ధాంతి, రైల్వే గేట్ నుంచి భారీ రోడ్‌షో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ బస్టాండ్ వేదికగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కరు సవాల్ విసిరారు. శంషాబాద్‌కు చేసిందేంటో చేప్పే ధైర్యం ప్రకాష్‌గౌడ్‌కు ఉందా అని ప్రశ్నించారు. దేవాలయ భూములు కబ్జా చేయడానికి ప్రయత్నించిన నీచుడు ప్రకాష్‌గౌడ్ అన్నారు. నిద్రపోవడం, కబ్జా చేయడమే ప్రకాష్‌గౌడ్ పని అని అన్నారు. దశాబ్ధాల పాలనలో కాంగ్రెస్ తెలంగాణను మోసగించిందని ఆరోపించారు. అదే విధంగా పదేళ్ల తన పాలనలో ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణను పథకాల పేరుతో వేల కోట్ల రపాయలు దోచుకున్నారని విమర్శించారు. ప్రజా రంజకంగా పాలిస్తున్న ప్రధాని మోదీ సంక్షేమ పథకాలు తెలంగాణకు వస్తున్నాయని అయితే కొత్త కొత్త పేరుతో ఈ పథకాల డబ్బును ముఖ్యమంత్రి దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో అవినీతి బాగా పెరిగిపోయిందని దీనికి తోవు నిరుద్యోగం కూడా గరిష్టస్థాయికి చేరిందని ఆయన అన్నారు. తెలంగాణ బాగుపడాలంటే బీజేపీకి సాధ్యమని అందువల్లే బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలోచన చేసి పనిచేసే నాయకుని ఎన్నుకోండి

**- చందుపట్ల వినీత**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 21 అక్షరం న్యూస్ మంచి మనసుతో ఆలోచన చేసి పని చేసే నాయకుడిని ఎన్నుకోండి అని బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి సతీమణి చందుపట్ల వినీత అన్నారు.. మంగళవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింధు పట్ల సునీల్ రెడ్డి తల్లి పుష్పలత తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు... ఈ బిఆరెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది.ప్రజలు ఈ సారి అలోచించి... ఓటు వేయాలి.మళ్ళీ కాంగ్రెస్,బిఆరెస్ ని నమ్మితే మోసపోయే అవకాశం ఉంది.మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యం.ఈ సారి మంథని నియోజకవర్గంలో ప్రజలు సరికొత్త మార్పు కోరుకుంటున్నారు.ఈ ఒక్కసారి ఎమ్మెల్యేగా తన భర్తకి అవకాశం ఇవ్వండి...మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారు. నిరుద్యోగుల కోసం కొత్త ఇండస్ట్రీలు పలు కంపెనీలు నియోజకవర్గంలో ఏర్పాటు నిరుద్యోగ సమస్యలు తీర్చుటకు కృషి చేస్తారని వారు తెలిపారు. బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యే గా



సునీల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మొలమూరి శ్రీనివాస్, రామగిరి మండల ఇన్చార్జ్ సతీష్, బి ఎం ఎస్ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంపై ఆలోచన చేయాలి

**-టూరిస్టు నాయకులకు ఓట్లు వేసుడెందుకు**
**- నాలుగేళ్లలో పుట్ట మధు చేసిన సేవలు గుర్తించాలి**
**-ఐదేండ్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సాయం చేసిండా**
**-టీబీజీకేఎస్...బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 20 అక్షరం న్యూస్: ప్రజల అవసరాలు, అభివృద్ధి పట్టించుకోకుండా ఐదేండ్లకోసారి ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే టూరిస్టు నాయకులకు ఓట్లు వేసుడెందుకని టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుతూ రామగిరి మండలం ఆర్జీ 3 ఓసీపీ వన్ పరిధిలో టీబీజీకేఎస్,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. ఎన్నికలు రాంగానే వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు అయిపోయాక మళ్లీ ఐదేండ్ల వరకు కన్పించరని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం



గ్యారెంటీలేని పథకాలు చెప్తున్నారని వాళ్ల మాటలు నమ్మితే కర్ణాటక తరహాలో గోసపడుతామన్నారు. ఆనాడు పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాలుగేండ్లలో మంథని అభివృద్ధితో పాటు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు పేద విద్యార్థులకు కళాశాలల్లో మధ్యాహ్న బోజనం పెట్టి ఆకలి తీర్చిన విషయాలను గుర్తించాలన్నారు. గత ఎన్నికల్లో మనం ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఐదేండ్లలో ఏం చేసిండని ఆలోచించాలని ఒక్కరికైనా సాయం చేసిండా అని ప్రశ్నించారు. ఏమీ చేయనోళ్లకు మళ్లా ఐదేండ్లు అదికారం ఎందుకని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు మన కోసం మన బిడ్డల భవిష్యత్ కోసం ఆలోచన చేసే నాయకుడు పుట్ట మధూకర్ అని పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా గెలిస్తే ఎన్నో కుటుంబాలకు భరోసా ఉంటుందన్నారు. మనకు మన బిడ్డల కోసం ఆరాటపడే పుట్ట మధూకర్‌ను ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని వారు కోరారు.

# ఎన్నికల వేళ బిఆర్ఎస్‌కు భారీ షాక్

**-ఎంపీపీ మాజీ జెడ్పిటిసి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక**
**- నూతన ఉత్సాహంతో రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 21 అక్షరం న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ రామగిరి మండలో బిఆర్ స్ పార్టీకి భారీ షాక్ తగిలింది.. రామగిరి మండలం లోని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, సర్పంచ్ గంట పద్మ లోతో పాటు మంథని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ బట్ల సంతోషిని, శ్రీనివాస్ దంపతులతో పాటు ముత్తారం మండలం మచ్చుపేట సర్పంచ్ మేదగోని సతీష్ గౌడ్, పారుపల్లి సర్పంచ్ పరీక్ష లక్ష్మి, సింగరేణి కార్మిక సంఘమైన టీబీజీకేఎస్ నాయకుడు అబ్బిడి రాజిరెడ్డి, కల్వచర్ల వార్డు సభ్యులు బుస బాపన్న, స్రవంతి, వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గెల్లు కుమార్ యాదవ్, మాదాసి కనకయ్య, మేకల మారుతి, చొప్పరి రవీందర్, బండి ప్రవీణ్ లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఏఐసీసీ కార్యదర్శి, ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.తెలంగాణ లోని బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని, పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన



సోనియా నాయకత్వం గొప్పదని భావించి, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.. ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి రాకతో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పుంజుకున్నదని నూతన ఉత్సాహంతో శ్రీధర్ బాబు గెలుపే దేహంగా పనిచేసే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, రోడ్డ బాపు, తోట చంద్రయ్య, బర్ల శ్రీనివాస్, దాసరి శివ, బండారి సదానందం, కొలిపాక సారయ్య, కండె పోషం, కాటం సత్యం, ఉయ్యాల కుమారస్వామి, ఎండి దాండ్, ఎంపీపీ అరేల్లి దేవక్క ఎంపీటీసీలు చిందం మహేష్ కొప్పుల గణపతి, కొట్టే సందీప్, సర్పంచులు దేవునూరి రజిత, రామగిరి లావణ్య, గంట పద్మ, మాజీ జెడ్పిటిసిలు ఎల్లా శశిరేఖ రామ్మూర్తి, గంట వెంకటరమణారెడ్డి, నాగినేని జగన్ మోహన్ రావు, మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ కూర కొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, భోగె లింగయ్య, కేక్కర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు ముస్త్యాల శ్రీనివాస్, వనం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న వాహనాల తనిఖీలు

**- వాహనదారులు సహకరించాలి- సీ.ఐ. కర్ర జగదీష్**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా):** సుల్తానాబాద్ మండలం లో వాహనాల తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి.చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మంగళవారం రోజు సుల్తానాబాద్ సి.ఐ. కర్ర జగదీష్ దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద ఏస్.ఐ విజేందర్ తో కలిసి వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గ దర్శకాల ప్రకారం ఎన్నికల సందర్భంగా డబ్బులు చేతులు మారే అవకాశాలు ఉన్నందున తనిఖీలు నిర్వహిస్తున్నామని,అందుకు వాహన దారులు సహకరించాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్నికల పోలింగ్ గదులను,పోలింగ్ కు వినియోగించే కేంద్రాలను పరిశీలించారు. సి.సి కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఓట్లు వేసే అభ్యర్థులు కు అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. వికలాంగులు వృద్ధులు ఇంటి వద్ద నుండే తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని కేంద్రాలకు వచ్చేవారికి ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## కోరుకంటి చందర్ గెలుపే లక్ష్యం



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 21/ అక్షరం న్యూస్:** మంగళవారం వారం 48 వ డివిజన్ లో ఎమ్మెల్యే కుమార్తె కోరుకంటి ఉజ్వల ఎన్నికలు ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి చందర్ ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మన్ గౌడ్ కో ఆప్షన్ సభ్యురాలు తానిపర్తి విజయలక్ష్మీ నాయకులు బంధే నాగభూషణం నూనె బోధలు, నాని, ఓదెలు, ప్రతాప్, సతీష్, లక్ష్మణరావు, చిదురాల అశోక్, లక్ష్మీనారాయణ రెడ్డి, భాస్కర్, ఓదన్న, లింగయ్య, డివిజన్ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ పాలన అకర్షితులై బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరికలు



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 21/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలన అకర్షితులై ఇతర పార్టీ వాళ్లు ఇతర యూనియన్ వాళ్లు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరుతున్నరని రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో 11ఇంక్లయున్ ఏఐటీయూసీ ఫీట్ సెకరట్రి పోదుల సంపత్ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సిఎం కేసీఆర్ నాయకత్వం లోనే తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందని సింగరేణి పరిరక్షణ సిఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు కౌశిక హరి శంకర్ కెన్నెడీ చెలకలపల్లి శ్రీనివాస్ పిల్లి రమేష్ నాయుని శంకర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనులపై అనుభవ కార్యక్రమం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 21 అక్షరం న్యూస్:**రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ ఉద్యాన విశ్వవిద్యాలయం , రామగిరికిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో అధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ విద్యార్థులతో మంగళవారం గ్రామీణ వ్యవసాయ పణి అనుభవం కార్యక్రమం నిర్వహించారు.మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ చదువుతున్న ఏడు మంది విద్యార్థులు కల్వచెర్ల గ్రామానికీ కేటాయించారు. విద్యార్థులు మూడు నెలల రైతులు తో కలిసి వివిధ వ్యవసాయ పనులను రైతుల దెగ్గర నేర్చుకుంటూ కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి శాస్త్రవేత్త సహకారంతో రైతులకు సూచనలు ,సలహాలు,ఇస్తునరు,రైతులు చేసే వ్యవసాయ పనులు ,వారి అనుభవాలను తెలుసుకొని గ్రామం లో నీ ఇత్తర రైతు రైతుల దెగరా కూడా వివిధ పంటలలో చేను సాగు పనులు,మేలు రకం విత్తనాలు,విత్తన శుద్ధి, ఎరువులు, పురుగుమందుల సంబంధించిన సమాచారం సేకరించారు. కార్యక్రమం గ్రామ పటం వేసి అవగాహన కల్పించారు . అనంతరం క కృషి విజ్ఞాన కేంద్రం ఇంఛార్జ్ డాక్టర్ ఏ . శ్రీనివాస్ మాట్లాడుతూ పంటల మీద విద్యార్థుల అవగాహణ తెచ్చుకోవాలి చెప్పరు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంటా పద్మ వెంకట రమణారెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లు డాక్టర్.ఎ శ్రీనివాస్, డాక్టర్.వెంకణ సర్ , డాక్టర్.వినోద్ సార్,ఏ .ఓ మోహన్ మరియూ గ్రామ రైతులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు .

## శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి

- ఎస్సై కటికే రవిప్రసాద్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 21 అక్షరం న్యూస్:** రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణం లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవాలని రామగిరి ఎస్ఐ కటిక రవిప్రసాద్ అన్నారు. మంగళవారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కల్వ చర్ల గ్రామంలో ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరినీ ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణం లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపినారు. అటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని తెలియజేయడం జరిగింది. ఎవరికైనా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## మిత్రుడు గెలుపుకి వినూత్నంగా ఎన్నికల ప్రచారం



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 21/ అక్షరం** గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ 1987వ సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల బ్యాచ్ వినూత్నంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.1987 వ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులతో కలిసి కోరుకంటి చందర్ చదువుకున్నారని ఆనాటి జ్ఞాపకాలతో చిన్ననాటి మిత్రుడు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలవాలని మంగళవారం గోదావరిఖని లోని చిరు వ్యాపారులను ప్రజలను కలిసి ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ కారు గుర్తు కు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు జిమ్మి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టి కృష్ణారావు, మల్లికార్జున్, ఎం శ్రీనివాస్, ఎం రవి కుమార్, జి సత్యనారాయణ, కే రఘు ఎల్ సదయ్య, డి శ్రీనివాస్, ఎండి ఖలీల్, సారంగపాణి, బాణాకర్, రాజ్ కుమార్, కె రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కబ్జాకోరు ఒకరు, ఊసరవెల్లి మరోకరు

-బిజెపి అభ్యర్థి కాళి ప్రసాద్ రావు



**హనుమకొండ/ఆత్మకూరు,నవంబర్ 21,అక్షరం న్యూస్:** ఊసరవెల్లి లా గంటకో పార్టీ మార్చుతూ అభివృద్ధికి ఆమడ దూరం ఉంటున్న రేవూరి ప్రకాశ్ రెడ్డి ఒకరని, ఒక పార్టీలో గెలిచి అధికార దాహంతో పార్టీ మారి కబ్జాలకు పాల్పడుతున్న ధర్మారెడ్డి ఒకరని వీరిద్దరూ ప్రజాసేవలో విఫలమయ్యారని పరకాల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా మండలంలోని చౌళ్ళపల్లి, నీరుకుళ్ళ, పెంచికలపేట, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతు రాష్ట్రంగా మార్చిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మద్యం పైన పదివేల కోట్ల రాబడి ఉంటే, నేడు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే 50 వేల కోట్ల రూపాయల రాబడిని కేవలం మద్యం పైన వస్తుందని దీంతో రాష్ట్రం దేశంలోనే మద్యం విక్రయం లో మొదటి స్థానంలో నిలిచిందని దుయ్యబట్టారు. నిరుద్యోగాన్ని పెంచి పోషించడం లో కేసీఆర్ దిట్ట అన్నారు. నిరుద్యోగులకు బర్రెలు, గొర్రెలు ఇచ్చి కాలం వెళ్లిబుచ్చుతున్నాడని ఎద్దేవా చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే కేసీఆర్ లాగానే నియంత పాలన కొనసాగిస్తున్నాడని అతన్ని సాగ నంపడానికి ప్రజలు ఓటుతో తీర్పు ఇవ్వాలన్నారు. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే ఆరు గ్యారెంటీలని, అన్ని ఉచితంగా ఇస్తూ పోతే చివరికి మిగిలేది బూడిదే అన్నారు. ఈ ఉచితాలు బిజెపి ప్రకటించడానికి ధైర్యం లేఖన, దేశం ఉచితలకు అలవాటు చేసి సోమరిపోతులను చేయొద్దు అన్న తలంపుతో ప్రధాన మంత్రిమోడీ ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంకల్పంతో ఉన్నారని ఈ నేపథ్యంలోనే బిజెపి కమలం పువ్వు గుర్తుకు ప్రజలు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగాల సమ్మిరెడ్డి, బొల్లెపల్లి రాజయ్య యాదవ్, మండల బిజెపి అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఎదులాపురం శ్రవణ్ , బలవంతుల రాజు, సవాయి రవి, కుక్క మూడి రవి, పీశాల సాంబయ్య, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారం రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా



**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 21 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు.మంగళవారం మండలంలోని మాదారం, సోమయ్య కుంట తండా, నిడిగొండ, కోమల్ల శివారు చింతలగూడెం,వీరారెడ్డి తండా లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా పాల్గొని మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు ప్రజలు నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే, ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ఫామ్ హౌస్కే పరిమితమయ్యాడని మండి పడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నామరూపం లేకుండా చేసే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. ఎన్కౌంటర్ల సృష్టికర్త, మహిళలంటే చిన్న చూపు గల కడియం శ్రీహరి నియోజక వర్గంలో ఏం మొహం పెట్టుకొని మహిళ లను ఓట్లు అడుగుతారని ఆమె ప్రశ్నించారు.కడియం శ్రీహరి రెండుసార్లు మంత్రి పదవి, ఉప ముఖ్యమంత్రి పదవి, ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి ఇన్నేళ్లలో స్టేషన్ఘన్పూర్ నియోజక వర్గాన్ని ఏం అభివృద్ధి చేశాడో ప్రజలకు జవాబు చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న నినాదంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేసి, విద్యార్థులు రక్తం చిందించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, బం గారు తెలంగాణ పేరుతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్,ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆమె మండిపడ్డారు.ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ పేరుతో నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడు తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రజలు కర్రు కాచి వాతలు పెట్టే రోజులు ఎంతో దూరంలో లేవని ఆమె అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని ఆమె అన్నారు.రాబోయే ఎన్నికల్లో తనను అదిరించి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం వైయస్సార్ టిపి మండల పార్టీ అధ్యక్షుడు మూసి పట్ల నరేష్ తో వైఎస్ఆర్ సీపీకి చెందిన వంద మంది కార్యకర్తలు సింగపురం ఇందిరా సమక్షంలో కాంగ్రెస్ లో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, గంగిడి నరసింహారెడ్డి మాసన్ పెల్లి లింగాజీ,ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్,కోళ్ల రవి గౌడ్,కావటి భాస్కర్ యాదవ్, జీడి కంటి రాజ్ కుమార్, సాంబరాజు, అస్లాం, కేతావత్ అశోక్, కేతావత్ రెడ్డి, హరిలాల్, నరసింహ, మహమ్మద్ అబ్బాస్, బోనాసి క్రాంతి కుమార్, యువరాజ్, అంజిరెడ్డి, లింగాల జోగా రెడ్డి, పృధ్వి,కొలిపాక మల్లేష్, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్,ఎంపీటీసీలు పేర్ని ఉషా రవి, అల్లిబిల్లి కృష్ణ, బానోతు బిక్షపతి నాయక్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు బిజెపి ప్రచారం...



**కొడకండ్ల,నవంబర్21(అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి కొడకండ్ల మండల కేంద్రంలో గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాయంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ఇచ్చిన నిధుల తోనే తప్ప రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఒక బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడు అని అన్నారు. రైతులుపండించిన వరి పంటను క్వింటకు 3100 రూపాయలు ఇస్తామని అని అన్నారు. సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఉచిత విద్య, ఉచిత వైద్యం కోసం అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న,మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కన్నయ్య, ముంజాల శ్రీనివాస్, సాయి, మహేష్,ఉపేందర్, ఉమేష్, సురేష్ ,చిట్టి మల్ల రమేష్, సమ్మయ్య,బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 21/ అక్షరం న్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ఆకర్షితులై మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ నారాయణదాసు లక్ష్మణరావు సమక్షంలో వడ్డెర కులస్తుల జిల్లా యూత్ అధ్యక్షులు ముద్దంగుల చందు ఆధ్వర్యంలో సుమారుగా 100 మంది ప్రజలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి లక్ష్మణరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కాలన అమలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఇటీవల బీఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తూ.. రూపొందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రామగుండం నియోజకవర్గంలో



ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా ఉండి.. కారు గుర్తుకు ఓటేసి.. కోరుకంటి చందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, పిల్లి రమేష్, పొగాకుల కొమరయ్య, బిక్కినేని నరసింహారావు, సంపంగి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా సొంతగూటికి గిట్ల రాజేందర్ రెడ్డి

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుందర్ రెడ్డి తనయుడు గిట్ల రాజేందర్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఆయన సొంతగూటికి చేరుకున్నారు గిట్ల రాజేందర్ రెడ్డి వారి సోదరి సౌభాగ్య తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో పెద్దపల్లి పట్టణంలోని ముకుందర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా గిట్ల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ హయాంలోనే చాలా అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి నియోజకవర్గంలో 32 సబ్ స్టేషన్ లో నిర్మించామని నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలోనే వంతెనలు కట్టడాలు నిర్మాణాలు చేయడం జరిగిందని అభివృద్ధి అనేది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరిగాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కనిపించట్లేదని అలాగే కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ఈనెల 30న జరగబోయే ఎలక్షన్లలో పెద్దపల్లి



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరమణారావు గెలుపు కోసం తన వంతు సహకారం ఉంటుందని పూర్తిగా మద్దతు తెలపడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన గిట్ల రాజేందర్ రెడ్డికి విజయరమణారావు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో మరింత దూకుడు పెంచిన విజయ్

**- పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం గ్రామాల్లో ఆరు గ్యారంటీలపై ప్రత్యేక ఫోకస్**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 21 అక్షరం న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని మొట్లపల్లి, కిష్టంపేట, మీ ర్జంపేట, తారుపల్లి, మల్యాల, జగ్గయ్యపల్లి ఆయా గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ మహిళలు, రైతులు యువత అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంటగ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామ న్నారు. మహిళలకు ప్రతినెల 2500 ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. ఉద్యోగ భర్తీకి సంబంధించి మేనిఫెస్టో ప్రకటించినట్లు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని



కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ మండల అధ్యక్షుడు ఎండి మునీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, తుల మనోహర్ రావు, రానవేన క్రాంతి కుమార్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్, రానవేన శ్రీనివాస్, ఆశాడపు సురేష్, మేడి అశోక్ గౌడ్, కొండిల్లా ప్రశాంత్, గరిగంటి ఐలయ్య, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**- ప్రచారంలో ముందున్న బిఆర్ఎస్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 21 అక్షరం న్యూస్:** మండలంలోని బిఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నవి అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి క్షుణ్ణంగా వివరించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సమస్యల పై పోరాడే ప్రజల మనిషి పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని హైట్రిక్ విజయంతో మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ యూత్ లీడర్ తాండ్ర అని, మాజీ ఎంపిటిసి తుండ్ల రాజయ్య, వార్డు సభ్యులు బురి కుమార్, తాండ్ర రాజయ్య, బర్ల తిరుపతి, తాండ్ర రాకేష్, తాండ్ర శివ, మంతెన లక్ష్మణ్, తాండ్ర జగదీష్, పాల హర్షవర్ధన్, పాల రఘు, రాచర్ల క్రాంతి, తుండ్ల మహేందర్ పాల్గొన్నారు

## సీతక్క గెలుపు కోసం మోకాళ్లపై ప్రదక్షణ చేసిన పసుల గట్టయ్య, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి

**మహబూబాబాద్ /కొత్తగూడ/ నవంబర్ 21/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క గెలుపు కోసం ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ పసుల గట్టయ్య గుంజేడు దేవాలయంలో 11 సార్లు మోకాళ్ళ పై ప్రదక్షిణ చేసారు,సీతక్క గెలుపు కోసం కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ప్రజల మన్ననలు పొందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి



అసెంబ్లీ టైగర్ ఆదివాసి ముద్దు బిడ్డ గిరిజన గిరిజనేతర ప్రజల అండదండలతో గెలిచి మూడో సారి అసెంబ్లీలో అడుగు పెడు తూ మంత్రిగా కొత్తగూడలో అడుగు పెట్టాలని కోరుతూ గుంజేడు ముసలమ్మ దేవస్థా నంలో తల్లి ఆశీస్సులతో మోకాళ్ళపై ప్రదక్షణ చేయడం జరిగిందిని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కందిమల్ల మధుసూదన్ రెడ్డి, కొత్తగూడ ఎన్నికల ఇన్చార్జ్ లావణ్య వెంకన్న,యూత్ మండల్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కొత్తగూడ ఎంపీటీసీ సాలుగి సురేష్,కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, టౌన్ అధ్య క్షులు గుమ్మడి సమ్మయ్య, కొత్తగూడ మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ రామటింకి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయ కులు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్21(అక్షరం న్యూస్):**మండలంలోని వెంకెపల్లి,దుద్దెనపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా సిక్కిం ఐజి క్యాడర్ అధికారి,హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్ కుమార్,ఎస్ఐ జన్ను ఆరోగ్యం లతో కలిసి సందర్శించి,పలు సూచనలు చేసినట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.ఇక్కడ అధికారులు,పోలీసులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించిన గాయత్రి విద్యానికేతన్ గైడ్స్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 21 అక్షరం న్యూస్:** ఈ నెల 5వ తేది నుండి 10వ తేది వరకు శ్రీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ , తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని లోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన గైడ్స్ 8 వ తరగతికి చెందిన %ూ%. మహాలక్ష్మి, పి. విష్ణు ప్రియ, సిహెచ్. లయవర్ధిని, జి. సాహిత్య, 7వ తరగతి కి చెందిన ఎన్. శ్రీ లాస్య, 9వ తరగతి కి చెందిన కె. వైశాలి లు పాల్గొని అద్భుత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారానికి అర్హులైన గైడ్స్ ని పెద్దపల్లి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) చేతన గారు అభినందిస్తూ సర్టిఫికెట్స్ ప్రదానం చేసి, రాష్ట్ర స్థాయిలో కూడా ఇలాగే అద్భుత ప్రతిభ చూపి రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, గైడ్ కెప్టెన్ స్రవంతి పాల్గొన్నారు.

## ప్రజల నీరాజనాలతో స్పీడ్ పెంచిన కారు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 21:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు కారు స్పీడును పెంచారు. ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలోని ప్రజలు పూల వర్షంతో ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజల నీరాజనాలతో కుర్నపల్లి బోధనెల్లి చింతగుప్ప దానవాయిపేట వంటి గ్రామాలలో పర్యటిస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల ఆదరాభిమానాలతో కారు స్పీడును పెంచి ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను వినియోగించుకోవాలి : - కమిషనర్ బీ.శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 21/ అక్షరం న్యూస్ :** ప్రజలు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను అందుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నవంబర్ 30 వ తేదీన జరగనున్న పోలింగ్ లో ఓటుహక్కు వినియోగించుటకు అవసరమగు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్ పంపిణీ ప్రక్రియ బుధవారం ముగియనుంది. బండ్లగూడ జాగీర్ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వికాస్ నగర్ కాలనీలలో స్వయంగా పరిశీలించారు. సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ ఆఫీసర్స్ బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

# అభివృద్ధి పర్చాను ఆశీర్వాదంతో గెల్పించండి

**- పోచారం శ్రీనివాస్ రెడ్డి**



**మద్నూర్ / నవంబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజక వర్గంలో బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గ్రామాలలో అన్ని వర్గాల వారు పోచారం శ్రీనివాస్ రెడ్డి కు హరతులతో స్వాగతలు పలుకుతూ ధూమ్ - ధామ్ గా పెళ్లి భారతు లాగా కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరుగుతుంది.మంగళవారం రోజున బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి మోస్రా మండలంలోని తిమ్మాపూర్, చింతకుంట, గోవుర్, దుబ్బాతాండా, మోస్రా గ్రామాలలో ఎన్నికల ప్రచారం కారు జోరుకు బ్రేక్ లేకుండా కార్యకర్తలు ప్రచారం లో పాల్గొనడం జరుగుతుంది. ఆయా గ్రామాలలో బాన్సువాడ బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల కంటే బాన్సువాడ నియోజక వర్గం ఒక జిల్లా స్థాయి లాగా అభివృద్ధి చెండటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీర్ యొక్క సహాకారం తో వేల కోట్ల రూపాయలతో , గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు , సదుపాయాలు కలుగే విధంగా గ్రామాలకు మహర్దషా ఏర్పడేటట్లు సుందరంగా తీర్చిదిద్దటం జరిగిందని తెలిపారు.నియోజక వర్గం లో అన్ని వర్గాల వారికీ వారి యొక్క పిల్లల్లకు ఉపయోగ పడే మంచి భవిష్యత్తు కలుగే విధంగా విద్యా రంగాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందని తెలిపారు. బిసి, మైనారిటీ , ట్రైబల్, సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయలను మంజూరు చేసి వారి యొక్క పిల్లలు ఆంగ్ల మద్యమంలో ఉచితంగా విద్యా నేర్చుకునే విధంగా గురుకుల పాఠశాలాల సౌకర్యాలు కల్పించడం తో విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా ఏర్పడి నిత్య జీవితంలో మంచి స్థాయిలో ఉండే విధంగా విద్యా రంగాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందని తెలిపారు.బాన్సువాడ నియోజక వర్గం తో పాటు జుక్కల్, ఎల్లారెడ్డి నియోజక వర్గం ప్రజలకు సౌకర్యాలు ఏర్పడే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి , మాత శిశు ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్యం ద్వారా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన మంచి ఆరోగ్య సేవాలు ప్రజలకు వైద్యుల ద్వారా వైద్య సేవాలు ఉచితంగా కలుగే విధంగా వైద్య బృందం సభ్యులను నియమించి నియోజకవర్గం ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాత శిశు ఆసుపత్రి ద్వారా చిన్న పిల్లల ఆరోగ్యాలు తొందరగా కొల్కునే విధంగా , వారి యొక్క ఆరోగ్యం వైద్య బృందం ద్వారా మెరుగు పడే విధంగా ప్రవేటు ఆసుపత్రుల కంటే మాత శిశు ఆసుపత్రులలో వైద్యుల ద్వారా వైద్య సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆడ పిల్లల కోసం వారు కూడా వైద్య సేవాలలో ప్రజలకు సేవాలు అందిస్తూ వారికీ ఉపాధి కలుగే విధంగా జిల్లా లో లేని జి. యన్. యం. ( నర్సింగ్ ) కాలేజీని బాన్సువాడ కేంద్రంలో కళాశాల కొనసాగుతుందని ఈ కళాశాల ద్వారా తమ యొక్క ఆడ పిల్లలకు మంచి భవిష్యత్తు కలుగుతుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకుల యొక్క మాటలను ఎవరు కూడా నమ్మరాదని తెలిపారు. కేవలం వారు ఎన్నికల వంతుకు మీ దగ్గర వచ్చి మాయ మాటలు , బిర్యానీ అందించి మీకు సేవాలు అందించడం తప్ప , మీ భవిష్యత్తు, మీ పిల్లల యొక్క ఉజ్వల భవిష్యత్తు, గ్రామాల అభివృద్ధి కేవలం బి. ఆర్. ఎస్. పార్టీ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ తో పాటు బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధి లో ముందంజలో ఉన్నదని తెలిపారు. గ్రామ గ్రామాన ఇండ్లు లేని వారికీ డబుల్ బెడఉరూమ్ ఇండ్లను నిర్మించిన ఘనత బి. ఆర్. ఎస్. పార్టీ, పోచారం శ్రీనివాస్ చేసిన అభివృద్ధి పనులను మార్వారాదని తెలిపారు. మీ యొక్క ఆశీర్వాదం తో నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి అన్ని



వర్గాల వారు ఆశీర్వదించి నా విజయంలో , బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధి లో మీ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్ని మండలం లోని ఆయా గ్రామలలో ఎన్నికల ప్రచార భాగంగా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారం లో అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి, పార్టీ వర్ని ఇంచార్జ్ పోచారం సురేందర్, ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



**మహబూబాబాద్/కొత్తగూడ /నవంబర్ 21/అక్షరం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలంలోని గోపాలపు రం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు వజ్జ సార య్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు,చేరిన వారి వివరా లు ఇలా వున్నాయి,బీజేపీ వార్డ్ మెంబెర్ యువ మోక్ష ప్రధాన కార్యదర్శి వాసం రమేష్ బాబు, సిపిఐంల్ న్యూ డెమోక్రసీమాజీ సర్పంచ్ వాసం పాపయ్య,కల్తీ గాధయ్య కల్తీ రవి,సువర్ణపాక మనోజ్,వట్టం పాపయ్య, పెండకట్ల బుచ్చి రాములు,మిగిళ్లపల్లి జగ్గారావు,బుర్కా చిన్న వెంకన్న ఆలూరి కొమ్మక్క,వాసం భద్రక్క లు కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీ రికి మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ కండు వా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు,ఈ చేరికల పై వజ్జ సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల ను ప్రజలు స్వాగ తిస్తూన్నారని కాంగ్రెస్ పార్టీకి సీతక్క గెలుపు కోసం అహర్నిశ లు ప్రజల శ్రేయస్సుముఖ్యమని భావించి కబురు అందిన వెంట నే గ్రామాలకు వచ్చి ఆపదలో ఉన్న వారికి తగిన సహాయం చేస్తూ మనో ధైర్యాన్ని కల్పిస్తు న్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అ భ్యర్థి సీతక్క అభిమానులు ప్రజలు సీతక్క కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపా రు,ఈ సందర్భంగా చేరిన వారి ని ఉద్దేశించి మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ కోసం సీతక్క గెలుపు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు, ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు లావణ్య వెంకన్న,ఎస్టి సెల్ అధ్యక్షులు బోడ ఈర్య, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో బిజెపి చరిత్ర సృష్టించబోతుంది

**- కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి**
**- నార్సింగి మున్సిపాలిటీలో బిజెపికి పెరుగుతున్న ప్రజా ఆదరణ**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 21/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం బిజెపి తోనే అభివృద్ధి చెందుతుందని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బిజెపి పార్టీ నాయకులతో కలిసి నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరేవుల లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా మాజీ డీజీపీ అనురాగ్ శర్మ కలిసి కమలం గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తూ ఈసారి ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో రాష్ట్రము బిజెపి పార్టీ భారీ మెజార్టీ తో గెలవడం, బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో గడపగడపకు బిజెపి మేనిఫెస్టో పై ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం బిజెపి తోనే అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఒక కొత్త వ్యక్తికి ప్రజల అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని , బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మన గెలుపు చెప్పపెట్టు కావాలని, దేశం అభివృద్ధి చెందాలంటే అన్ని



రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావాలని బంగారు తెలంగాణ బిజెపితోనే సాధ్యమన్నారు. రాజేంద్ర నగర్ నియోజక వర్గం అభివృద్ధి కావాలంటే కమలం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చేది బీజేపీనే...

**- ఎన్నికల ఇంచార్జ్ కుంభం కోమల్ రెడ్డి**

**మహబూబాబాద్ /కొత్తగూడ/ నవంబర్ 21/ అక్షరం న్యూస్:** గిరిజనేతరులకు ఎల్లపుడు బీజేపీ అండగా ఉంటుందని గి రిజనేతరులకు పట్టాలు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం బీజేపీ వలననే సాధ్యమవుతుందని ఎన్నికల ఇంచార్జ్ కుంభం కోమల్ రెడ్డి అన్నారు,మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్తగూడ, గంగా రం మండలాల ఎన్నికల ఇంచార్జ్ కుంభం కోమల్ రెడ్డి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని గిరిజ నేతరులకు అండగా భారతీయ జనతా పార్టీ మాత్రమే అండగా నిలుస్తుందని మిగతా రాజకీ య పార్టీలు గిరిజనేతరులను ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని అన్నారు,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే చెప్తుందని అన్నారు,భారత జెనతా పార్టీ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజ నేత రులకు పట్టాల ఇచ్చే విషయం లో గాని సంక్షేమ పథకాల అందించడంలో గాని ఎలాంటి సంశయం లేకుండా అండగా



ఉంటుందని అన్నారు ,ఇదే విషయాన్ని కొద్ది రోజుల క్రితం మా ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ నాయక్ వెల్లడించారని అన్నారు, ఎన్నికలు రాగానే గిరిజ నేతరుల ఓట్ల కోసం టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ఎన్నికలు అయిపోగానే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అని చందంగా వ్యవహరిస్తున్నాయ ని అన్నారు,మన ముఖ్యమంత్రి బాషలో చెప్పాలంటే దున్న పోతుకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే రావని కాబట్టి పాలిచ్చే బీజేపీ ని గెలిపిం చాలని,ఇప్పటికైనా గిరిజ నేతరులు మేల్కొని భారతీయ జనతా పార్టీకి అండగా నిల వాలని కోరారు,కమలం పువ్వు మీద ఓటు వేసి అజ్మీర ప్రహ్లాద్ ను అత్యధిక మెజారిటితో గెలిపించి ప్రధాని నరేంద్రమోడీ కి కానుకగా ఇవ్వాలని అన్నా రు,ఈ కార్యక్రమంలో జాడి సారయ్య,కుమ్మరికుంట్ల శరత్, మురళి,మధు,రవి,నరేష్, రవీందర్,ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో మరింత దూకుడు పెంచిన విజయ్

**- పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం**
**గ్రామాల్లో ఆరు గ్యారంటీలపై ప్రత్యేక ఫోకస్**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 21 అక్షరం న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని మొట్లపల్లి, కిష్టంపేట, మీ ర్జంపేట, తారుపల్లి, మల్యాల, జగ్గయ్యపల్లి ఆయా గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ మహిళలు, రైతులు యువత అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంటగ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామన్నారు. మహిళలకు ప్రతినెల 2500 ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. ఉద్యోగ భర్తీకి సంబంధించి మేనిఫెస్టో ప్రకటించినట్లు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య యాదవ్,





మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ మండల అధ్యక్షుడు ఎండి మునీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, తుల మనోహర్ రావు, రానవేన క్రాంతి కుమార్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్, రానవేన శ్రీనివాస్, ఆశాడపు సురేష్, మేడి అశోక్ గౌడ్, కొండిల్లా ప్రశాంత్, గరిగంటి ఐలయ్య, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 21/అ క్షరంన్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన నాయ కులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బిఆర్ ఎస్ పార్టీలోకి చేరారు గాంధారి మండలం జువ్వాడి గ్రామ మాజీ సర్పంచ్ సంగయ్య, ఉపసర్పంచ్ లక్ష్మిపతి, మాజీ ఉపసర్పంచ్ చాకలి యాదగిరి, వార్డు సభ్యులు భాస్కర్, మహేందర్, సీనియర్ నాయకులు హరికృ ష్ణ లక్ష్మయ్య, రాజిరెడ్డి,వడ్ల శ్రీనివాస్ యాద గిరి తదితరులు ఎల్లారెడ్డి మండలంలోని అచ్చాయి పల్లి గ్రామానికి చెందిన యువకు లు ఎల్లారెడ్డి నియోజకవర్గ బీ.ఆర్ఎస్ పా ర్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమడుగు సురేంద ర్ సమక్షంలోబీ ఆర్ఎస్ లోకి చేరారు నూ తనంగా పార్టీలోకి చేరిన వారికి ఆయన గు లాబీ కండువా కప్పి బీ.ఆర్.ఎస్ లోకి ఆ హ్వానిచ్చారు.ఈ కార్యక్రమంలో గాంధారి జడ్పీటీసీ శంకర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్యామ్,నేరల్ ఉపసర్పం చ్ నర్సింగ్, సొసైటీ డైరెక్టర్ నెహ్రూ సీనియ ర్ నాయకులు పెంటయ్య, కోళ్ల సుభాష్ జ డ్పిటిసి ఉషా గౌడ్ బీ ఆర్ ఎస్ నాయకులు బయిండ్ల పోచన్న బబ్లు తదితరులు పాల్గొ న్నారు

## కాంగ్రేస్, బీజేపీని నమ్మితే మోసపోతాం.

**-చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి.**



**హనుమకొండ/అత్మకూర్/ నవంబర్ 21, అక్షరం న్యూస్:** కాంగ్రెస్ బిజెపి నాయకుల మాటలను నమ్మితే మోసపోయి గోస పడతామని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి శ్రీమతి చల్ల జ్యోతి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే పెరిగే ఆసరా పింఛన్ల గురించి వివరించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మ్యానిఫెస్టో వట్టి నీటిముటలని, ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే కర్ణాటకలో పట్టిన దుస్థితి పడుతుందని తెలిపారు. బీజేపీ అసత్య ప్రచారాలకు యువత మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం సమక్షంలో చేరిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 21 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కస్తూరి సుధాకర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సుమారు 50 మంది యువకులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

- పెద్దపల్లి అమర్ నగర్ లో ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -21 అక్షరం న్యూస్:** పెద్దపల్లిలోని అమర్ నగర్ లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు 622 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేక ఎన్నికల బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్ లు సైతం బృందాలతో ఇంటి వద్దకు



వెళ్ళవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఓటు ఎవరికి వేస్తున్నామనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని, పోలింగ్ నిర్వహణకు వచ్చిన అధికారులకు, మన కుటుంబ సభ్యులకు కూడా చెప్పాల్సిన అవసరం లేదని, మనకు నచ్చిన వారికి మనం ఓటు వేసుకోవచ్చని, ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరుకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ సమయంలో ఓటర్ కు గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారులతో బృందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి. హెచ్. మధుమోహన్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**పెద్దపల్లిరూరల్, నవంబర్ 21 అక్షరం న్యూస్:** కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ బీఎస్సీ విధ్యార్థులు మంగళవారం గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద పిఆర్ఏ కార్యక్రమం నిర్వహించి అధ్యయనం చేశారు. మల్లారెడ్డి యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు రైతులు చేసే వ్యవసాయ పనులు, వారి అనుభవాన్ని తెలుసుకొని గ్రామంలోని ఇతర రైతుల దగ్గర కూడా వివిధ పంటలలో చేసే వ్యవసాయ పనులు, మేలు రకం విత్తనాలు, విత్తన



శుద్ధి, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన వివరాలు సేకరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అలివేణి, సర్పంచ్ గాండ్ల మల్లేషం, బ్రాహ్మణపల్లి ఇంచార్జి శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి వినోద్ కుమార్, యునివర్సిటీ ఇంచార్జి యుగంధర్, డాక్టర్ మహేష్, ఏఈఓ శ్వేత, ఉప సర్పంచ్ ఓదెల రాజు, పంచాయితీ కార్యదర్శి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

# బలగాన్ని పెంచుకుంటూ మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి డిల్లిలో బాస్ లున్నారు కానీ బీఆర్ఎస్ పార్టీకి గల్లీలో బాస్ లున్నారు. పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్న పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎలా ఉందని, ఇప్పుడు ఎలా ఉందని ఆలోచించాలని,ఎలాంటి దళారులు లేకుండా రైతు పెట్టుబడి సహాయం చేస్తున్న నేత కేసీఆర్ గారని,మూడు పంటల రైతు ప్రభుత్వం కావాలో ఆలోచించాలని,రూ.200 పెన్షన్ ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణ రాష్ట్రంను ఎలా అభివృద్ధి చేస్తారో ప్రశ్నించాలని అన్నాడు. ఆనాడు కరెంట్ కష్టాలతో రైతుల పంట పొలాలు బీటలు పడ్డాయని,ముసలమ్మ లకు రాబోయే రోజుల్లో రూ.5000 చేయబోతున్నామని,సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు రేషన్ కార్డు ఉన్న ప్రతి అడ బిడ్డకు రూ.3000 ఇస్తామని అన్నాడు.టెక్స్ టైల్ పార్క్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,భూమి కోల్పోయిన వారికి ఖచ్చితంగా యువతకు ఉద్యోగులు ఇస్తామని తెలిపాడు.బలగాన్ని పెంచుకోవాలని చూస్తున్నానని



,మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాని ఆశీర్వదిం చండని అన్నాడు. గీసుగొండ మండలంలో ఎలాంటి రౌడీ రాజకీయాలు లేవని,ప్రజలు మార్పు కోరుకు న్నారని అన్నాడు. శాయంపేట గ్రామం ప్రచారం భాగంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ పార్క్ లో స్థానిక మహిళలకు,యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నాడు.ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఏకైక ప్రభుత్వం బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అని ప్రజలను కడుపులో పెట్టుకునే కేసిఆర్ ప్రభుత్వాన్ని కారు గుర్తుకు ఓటు వేసి దీవించాలని కోరాడు.కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో సరైన నాయకుడు లేడని, పక్క నియోజకవర్గంను కాంగ్రెస్ పార్టీ అరువు తెచ్చుకుంటున్నారని,ఎన్నికలు అయిపోగానే మళ్ళీ వెళ్తారాని నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో ఉన్నాను అన్నాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టోను చూపిస్తూ కొత్తగూడలో ప్రచారం



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 21/అక్షరం న్యూస్:** ప్రజల ఆధ్మాత్మికత,సంప్రదా యాలకు ప్రాధాన్యతనిచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ సినియర్ నాయకులు ,మాజీ వైస్ ఎంపీపీ పూల యదగిరి, కొత్తగూడ ఉపసర్పంచ్ ఈసం నరేశ్ లు అన్నారు, మంగళవా రం నాడు కొత్తగూడ ఎంపిటీసీ 1 పరిధిలో జరిగిన గడపగడ పకూ బిఆర్ఎస్ కార్యక్రమం లో అభివృద్ధిని వివరిస్తూ,మ్యాని ఫెస్టోను చూపిస్తూ ,పలు కాలనీ ల్లో ప్రచారం నిర్వహించారు, ఓటర్లను నేరుగా కలిసి బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతికి ఓటు వేయాలని కోరారు, ప్రజ లంతా బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మ రథం పడుతున్నారన్నారనీ ప్రతి పక్షాలకు ఓటు వేస్తే తెలం గాణ ఆగమవుతుందన్ని ,బడే నాగజ్యోతిని అత్యధిక మెజారి టీతో గెలిపించాలని పులా యా దగిరి,ఈసం నరేశ్ లు ఓటర్ల ను కొరారు,ఈ కార్యక్రమం లో దారం సమ్మయ్య,తెజావత్ మురళి నాయక్ ,పస్థం ఎల్ల య్య ,దస్తగిరి,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముని సేవలో కాంగ్రెస్ నేతలు

- రామున్ని దర్శించుకున్న తుమ్మల, పొంగులేటి, బాలసాని, పొదెం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 21 /అక్షరం న్యూస్ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యలు మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారిని, అభయాంజనేయస్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్,సరెళ్ల నరేష్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## కేసిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ...



**బచ్చన్నపేట/నవంబర్21/అక్షరం న్యూస్:** జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపుకు మద్దతుగా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... కర్ణాటక నుండి కాంగ్రెస్ పార్టీ హవా మొదలైందని, ఇక తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బాల్నే రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు గాలి కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్నే రమేష్, నాయకులుఇమ్మడి తిరుపతి రెడ్డి, ఇమ్మడి సుదర్శన్ రెడ్డి, ఇమ్మడి మహేందర్ రెడ్డి, తుడుం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండ సిఎం కేసీఆర్











**- రైతన్నలను రాజులుగా మార్చలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యం.**
**- కాంగ్రెస్ కు ఓటేస్తే మన బతుకులు ఆగమవుతాయ్.**
**- నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాల.**
**- రామగుండం యువతకు ఉద్యోగాల కల్పన కై ఇండస్ట్రీయల్,ఐటీ పార్కు.**
**- ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.**
**- ఎన్నికల్లో ఆదరించండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**
**- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 21/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లోని అన్నదాతలకు అండగా సిఎం కేసీఆర్ నిలుస్తున్నారని,మన బతుకులు అగం కావడానికి కారణం 55 ఎళ్ల కాంగ్రెస్ పాలన,కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే కటిక చీకటే,రైతుల జీవితాల్లో అంధకారం నిండుకుంటుందని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం అంతర్గాం మండలం ఎగ్లాస్ పూర్, విస్సంపేట గ్రామాల్లో ప్రజా అంకిత ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ 55 ఏండ్లు కాంగ్రెస్ కు అధికారం ఇస్తే మన జీవితాలను రోడ్డుపై పడేసీమనకు కష్టాలు మిగిల్చారన్నారు.సిఎం కేసీఆర్10 ఎళ్ల పాలన లో వందేళ్ల ప్రగతి సాధించారన్నారు.తెలంగాణ భవిత కు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో లో ప్రకటించిన దేశంలో ఎక్కడాలేని విధంగాతెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని,రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000,తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం,ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన,తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ,ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు,వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్,ఆరోగ్యశ్రీ పరిమితి15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్ళీ కరెంటు కష్టాలు వస్తాయని,నాడు కరెంటు కోతలతో అల్లడిపోయునా రైతులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనలో హాయుగా బ్రతుకుతున్నారని 24 గంటల కరెంటుతో దర్జాగా పంటలు పండిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పాలనలోరాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే 24 గంటల కరెంటు పోయి మూడు గంటల కరెంటు వస్తుందని ప్రజలకు కాంగ్రెస్ కావాలా లేదంటే 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ సిఎం కేసీఆర్ కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించానని అన్నారు.జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసినసందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాల ను 500 కోట్లతో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పేద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలని నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు.6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకు వచ్చిందన్నారు.రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు.ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నా రు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అముల నారాయణ, సర్పంచ్ గంధరి దేవమ్మ,రాములు,జిల్లా కో అప్షన్ సభ్యులు దివాకర్,నాయకులు గోపు అయులయ్య యాదవ్,తిరుపతి నాయక్,బరుపటి చిలకయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## మదమెక్కిన ఏనుగు లాగా మాట్లాడుతున్నా కెసిఆర్ పిచ్చివాడు...

**- మానసిక చికిత్స చెయిస్తాం ..**
**- ఎన్ని జన్మలెత్తినా ఇందిరమ్మ కాలి గోటికి సరిపోడు కేసీఆర్..**
**- మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి**



**ఖమ్మం/ వైరా నవంబర్ 21 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి అన్నారు. తల్లాడ మండలం పాత పినపాక లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి. మహారాష్ట్ర మాజీ హెూం మంత్రి హారిఫ్ నసీం ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు తారుమారవుతాయి అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావటం ఖాయమన్నారు. వైరాలో ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ మతిభ్రమించి మాట్లాడడం సిగ్గుచేటు ఇందిరమ్మ రాజ్యం గురించి మాట్లాడిన మాటలకు కౌంటర్ వేశారు. మదమెక్కిన ఏనుగు లాగ మాట్లాడుతున్నా కెసిఆర్ పిచ్చివాడు మానసిక చికిత్స చేయిస్తాం ఎన్ని జన్మల ఎత్తినా ఇందిరమ్మ కాలి గోటికి సరిపోడు కేసీఆర్. ఇందిరమ్మ రాజ్యం గురించే మాట్లాడే నైతిక హక్కు కెసిఆర్ కు లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మానకొండ రాధా కిషోర్, రామ్మూర్తి నాయక్, గుర్రం శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

## మూడోసారి ఆశీర్వదించండి నియోజకవర్గాని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి .



**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /నవంబర్ 21(అక్షరం న్యూస్ ):** నాగర్ కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి పనిచేస్తున్న తనను మూడో సారి ఆశీర్వదించి గెలిపించాలని నియోజకవర్గ ప్రజల బాధలు తెలిసిన వ్యక్తి గా నియోజకవర్గంలో ని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ప్రజలను కోరారు మంగళవారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గట్టురాయిపాకుల గడ్డంపల్లి పెద్దపల్లి అనంతసాగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎలా ఉందని, ఇప్పుడు ఎలా ఉందని ఆలోచించాలని,ఎలాంటి దళారులు లేకుండా రైతు పెట్టుబడి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు .ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తున్నారు వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో రూ.5000 ఆసరా పెన్షన్ అందించబోతున్నామని సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు రూ.3000 ఇస్తామని తెల్ల రేషన్ కార్డులు దారులందరికి బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు ఐటి హబ్ ఏర్పాటు వ్యవసాయ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.ఈప్రచార కార్యక్రమంలో మర్రి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి ఆయన తోపాటు ప్రచారం లో పాల్గొని మాట్లాడుతూ మర్రి జనార్ధన్ రెడ్డి ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..